ఏడేళ్లయినా పిల్లర్ల దశలోనే!

- రుద్రవెల్లి – జూలూరు వంతెన నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం
- 17 పిల్లర్లకు ఎనిమిది మాత్రమే పూర్తి
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి, భూదాన్‌పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామాల మధ్యన మూసీపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించి ఏడేళ్లు గడుస్తున్న బ్రిడ్జి పనులు పిల్లర్లకే పరిమితమయ్యాయి. దీంతో స్థానికులకు మూసీ కష్టాలు తప్పడం లేదు.

ఏడేళ్లుగా సాగుతున్న పనులు..

మండలంలోని రుద్రవెల్లి- పోచంపల్లి మండలం జూలూరు గ్రామాల మధ్యన మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.5కోట్లు నాబార్డు నిధులు మంజూరయ్యాయి. 2016 మార్చి 6న మంత్రి జగదీశ్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు పిల్లర్లకే పరిమితమయ్యాయి. సుమారు 1000 మీటర్లు విస్తీర్ణం గల ఈ బ్రిడ్జికి మొత్తం 17ఫిల్లర్లను నిర్మించాల్సి ఉంది. కానీ నేటికీ 8ఫిలర్లు మాత్రమే నిర్మించారు.

నష్టపరిహారం ఇవ్వకపోవడంతో..

బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 30మంది రైతుల నుంచి 24ఎకరాల భూమిని సేకరించారు. ఎకరాకు రూ.10లక్షల నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కానీ రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండానే పనులు మొదలు పెట్టారు. అయితే పరిహా రం అందించడంలో జాప్యం జరగడంతో బ్రిడ్జి పనులను రైతులు అడ్డుకున్నారు. దీంతో నాలుగు సంవత్సరాల పాటు పనులు నిలిచిపోయాయి. బాధిత రైతులకు ప్రభుత్వం నుంచి గత సంవత్సరం నష్ట పరిహారం అందింది. అయితే కొందరు రైతులు నష్ట పరిహారం చెల్లింపుల విషయంలో సరైన పరిహారం రాలేదని నిరాకరించడంతో పనులు నెమ్మదిగా సాగాయి. దీంతో మొదటి టెండర్ కాలం ప్రక్రియ గడువు ముగిసింది. దీంతో తిరిగి రీటెండర్ వేసి పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనులు ఇంకా ప్రారంభం కావడం లేదు.

ప్రజలకు తప్పని ఇబ్బందులు..

వర్షాకాలం వస్తే చాలు మూసీ ఉప్పొంగుతుండడంతో లోలెవల్ బ్రిడ్జిలపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో బ్రిడ్జి పై నుంచి రెండు మూడు రోజుల పాటు రాకపోకలు నిలిచిపోతుండడంతో ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



రుద్రవెల్లి- జూలూరు గ్రామాల మధ్యన నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జి

త్వరగా పూర్తి చేయాలి



బ్రిడ్జి నిర్మాన పనుల్లో జాప్యం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏడేళ్లయినా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడం లేదు. పనులు త్వరగా పూర్తి చేసేలా అధికార పార్టీ ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి.

– సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించడంతో ఫిబ్రవరి నెలలో బ్రిడ్జి పనులు తిరిగి మొదలు పెట్టాం. నాలుగు సంవత్సరాలుగా పరిహారం విషయంలో పనులు నిలిచిపోవడంతో బ్రిడ్జి పూర్తికాలేదు. బ్రిడ్జి నిర్మాణానికి మంజూరైన నిధులు రీలీజ్‌లో కొంత జాప్యం, తిరిగి రీటెండర్ కావడంతో పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. – రామరాజు, ఆర్అండ్‌బీ ఏఈ

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

యాదగిరిగుట్ట : అడవులతోనే జీవరాశి మనుగడ సాధ్యమని, సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో ఫారెస్టు రేంజ్ కార్యాలయానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండవుల శాతాన్ని పెంచాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారం ప్రవేశపెట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నారని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట పట్టణ పరిధిలో అభ్యయ అరణ్యాల పేరిట అటవీ ప్రాంతాన్ని రక్షించడం గొప్ప విషయమన్నారు. యాదగిరిగుట్టలో రూ.45లక్షలతో అధునాత హంగులతో ఫారెస్టు రేంజ్ కార్యాలయాన్ని నిర్మాణం చేస్తున్నామని, త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారిణి పద్మజ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేషం, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు కర్రె వెంటకయ్య, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, నాయకులు ముక్కెర్ల సతీష్‌యాదవ్, గునగంటి బాబురావుగౌడ్, గడ్డం చంద్రంగౌడ్, ఆరె శివ కుమార్, యాకూబ్, శివరాత్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫారెస్టు రేంజ్ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రైతులను విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : కలెక్టరేట్ వద్ద అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు తమకు న్యాయం చేయాలని కోరితే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాహేద్, రాకేష్, నాయకులు నేహాల్, నవీన్, లతీఫ్,వసీమ్ పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

కనులపండువగా కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి దంపతులు



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం శ్రీ రేణుకాఎల్లమ్మ జమదగ్నిల కల్యాణ మహోత్సవాన్ని గురువారం కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు సీఎస్ రెడ్డి, సుధగాని హరిశంకర్ గౌడ్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, ఎలిమినేటి జంగా రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, యశోద కొమురయ్య, భాగ్యమ్మ రాజు, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తుర్కపల్లి: ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమస్యలు మరింత పెరిగాయన్నారు. ట్రాన్స్‌పోర్టు కార్మికులు ప్రమాదాల భారీనపడి అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారని, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు నష్టం చేసే నూతన మోటర్ వాహన చట్టం 2019ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జహంగీర్, బలరాం, వెంకటేశం, రమేశ్, కనకయ్య, క్రిష్ణమూర్తి, గణేశ్, నాగరాజు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



రామన్నపేట : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్ వైద్యాధికారి వెంకట్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, హెచ్ఈఓ గోపాల్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : వైద్యబృందాన్ని సన్మానిస్తున్న కౌన్సిలర్ శైలజ, కాలనీవాసులు

కంటి వెలుగు వైద్య బృందానికి సన్మానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 18వ వార్డులోని హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా గురువారం స్థానిక కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు చింతకింది కాటంరాజు, జయంత్‌కుమార్, అనిల్‌రెడ్డి, లక్ష్మీ, కాసోజు లింగాచారి, గోవర్ధన్‌చారి, గుర్రం వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, సాయిలు, రవీందర్, మధు, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా వేముల వీరేశం జన్మదిన వేడుకలు

రామన్నపేట : మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, బత్తుల క్రిష్ణగౌడ్, ఎండీ అక్రం, సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : రైతులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడంపై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం రాత్రి అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులపై పెట్టి అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కపిల్, రాజేందర్‌రెడ్డి, నగేష్, రాజు, రమేష్, ఉషాకిరణ్ శివ, అయిలయ్య, సత్తిరెడ్డి, పద్మ, నర్సమ్మ, శంకరమ్మ, కలమ్మ, అనసూయమ్మ ఉన్నారు.

ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

మోటకొండూర్: మండల కేంద్రంలో గురువారం కట్టమైసమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భగీరథ నీటిలో కోడి వ్యర్థాలు

తుర్కపల్లి: తుర్కపల్లి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటిలో రెండు రోజులుగా కోడి వ్యర్థాలు వస్తున్నాయి. గురువారం ఉదయం అరిగె మహిపాల్ ఇంటి భగీరథ పైప్‌లైన్ ద్వారా కోడి వ్యర్థాలు వచ్చాయి. గత రెండు రోజులుగా పైప్‌లైన్ ద్వారా ఇలా కోడి వ్యర్థాలు వస్తున్నాయని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేశ్ జెడ్పీ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా.. ఈ విషయంపై అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారీ వివరాలు అడిగి తెలుసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో సంబంధిత అధికారులు అక్కడికి వెళ్లి నీటిని పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సర్పంచ్ పడాల వనిత ఆధ్వర్యంలో పైప్‌లైన్ తవ్వి పరిశీలించారు.



భగీరథ నీటిలో వచ్చిన కోడి వ్యర్థాలు

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

సాక్షి, యాదాద్రి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆలేరు నియోజక స్థాయి సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణపై జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం వివిధ శాఖలకు నిర్దేశించిన ప్రకారం కార్యకార్యక్రమాలను విజయ వంతం చేయాలన్నారు. ఉత్సవాలలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చూడాలని ప్రజా ప్రతినిధులను కోరారు. రైతు దినోత్సవం, చెరువుల పండుగ రోజు ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. ఈ సమావేశం లో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్‌లు, వస్పరి శంకరయ్య, ఎరుకల సుధ, జెడ్పీటీసీలు తోటకూర అనురాధ, పల్లా వెంకట్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ శ్రీవాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యే అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంఈఓ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఊర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత, చిత్రంలో జెడ్పీ సీఈఓ తదితరులు



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌సుందర్

ఈ నెల 22 వరకు నిర్వహించనున్న ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, జూపల్లి భరత్ కుమార్, రాగుల బల్‌రామ్, గుల్లని మహేష్, బండి మహేష్ గౌడ్, శాంతచారి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు వెడల్పు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి చెరువు కట్ట నుంచి ఎల్లమ్మ గుడి వరకు ఉన్న సర్వీస్ రోడ్డును వెడల్పు చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి చెరువు కట్ట నుంచి ఎల్లమ్మ గుడి వరకు ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరా చారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఎడ్ల నరేష్, కొలిపాక బాలు, జగన్ మోహన్ రెడ్డి, జంగా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు



భువనగిరిటౌన్: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



అడ్డగూడూరు : ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న నాగరిగారి ప్రీతం

భువనగిరిటౌన్ : మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో బొడ్రాయి, పెద్దమ్మతల్లి పండుగలను గు రువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో ఎమ్మె ల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కోటమర్తిలో..

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం పాల్గొని పూజలు చేశారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమకూర్చిన రూ.లక్ష విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యుల కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిప్పలపల్లి బాలు, ఎంపీటీసీ పాశం యాదమ్మసత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, రవీందర్‌రావు, సోమన్న,పాండు, మల్లేష్, పాశం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట: పూసల కులస్తులకు రూ.1లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బాలాజీ సంచార పూసల సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల సింహాద్రి, మండల శాఖ అధ్యక్షుడు పన్నీరు బాలరాజు, టౌన్ అధ్యక్షుడు పన్నీరు ఆంజనేయులు, పన్నీరు వెంకటరమణ, కంచ శ్రీను, గుంటుపల్లి కుమార్, కిష్టయ్య, గుంటుపల్లి శీను, గోపి, సతీష్, సురేష్, యశ్వంత్, ఆదర్శ్, నవీన్, నరేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి పన్నీరు అనిల్, రాము, నాగేష్, అరవింద్, పూసల సంఘం సీనియర్ నాయకుడు గుడ్ల కోటేశ్వర్, సత్యనారాయణ, రమేష్ భాస్కర్, నర్సింగ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పూసల సంఘం నాయకులు

బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద బట్టుపల్లి శ్రీనివాస్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ, అనురాధ, మల్లేశం, పాండు, కృష్ణ, నర్సింహ, గడ్డం వెంకటేష్, ఎల్లయ్య, దండు గిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మనాన్న అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, నాయకులు ఊబ్బు వెంకటయ్య, పబ్బు రాజు, ఊడుగు వెంకటేశం, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, రమేష్, కొయ్యడ సైదులు, బత్తుల జంగయ్య, భాస్కర్, మురళి, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుర్రం వెంకటేశం, చిన్నం మల్లేష్, భావనాఋషి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీజేపీ శ్రేణులు, రాజగోపాల్‌రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, సుర్వి రాజు, కరెంటోత్ శ్రీను, దాసోజ్ వెంకటాచారి, నాతి లక్ష్మణ్, సూరపల్లి శివాజీ, ముద్దంగుల నర్సింహ్మా, ఉప్పల లింగస్వామి, యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. మాతృదేవోభవ అనాథాశ్రమంలో 112 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, జెట్టి కృష్ణ, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు జమ చేయాలి

యాదగిరిగుట్ట రూరల్ : రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులను వెంటనే జమ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ధాన్యం డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

క్లుప్తంగా

రేషన్ డీలర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వి.ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తిగల వారు ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దుబ్బాక-(బీసీ.డీ, మహిళ)కు, కొమ్మాయిగూడెం (జనరల్ మహిళ), తుమ్మలగూడెం(ఎక్స్‌సర్వీస్‌మెన్/జనరల్)కు, వెల్లంకి -1(జనరల్ మహిళ), వెల్లంకి-3(ఎస్సీ మహిళ)కు రిజర్వ్ చేసినట్లు తెలిపారు.

రైతులపై కేసులు నమోదు చేయడం తగదు

భువనగిరిటౌన్: రైతులపై కేసులు నమోదు చేయడం తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న క్రమంలో జరిగిన తోపులాటను సాకుగా తీసుకుని ఆరుగురు రైతులపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం సరైన పద్ధతికాదన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ గ తెలిపారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు పంజాల వెంకటేష్, కాంబోజు భాను, కోరె భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను పూర్తిచేయాలి

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కాంగ్రెస్ మండల కోర్ కమిటీ సభ్యుడు మామిడి సత్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిలవ్వచేసి పడిగాపులు కాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు ఎల్లయ్య , గుండెపురి నరసింహ, జక్కుల మల్లేష్, జడిగే నరసింహ, మర్ల రాధిక,పబ్బు లావణ్య, మర్ల లక్ష్మయ్య, మద్ది మల్లారెడ్డి, మచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఊదరి పవన్‌కుమార్‌కు గురువారం ఆరికపూడి ట్రస్ట్ సభ్యులు వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అరికపూడి రఘు, అక్కినేని రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల శాఖ సహకారంతో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ మండల అధ్యక్షుడు చిలివేరు సైదులు, బీసీ యువజన సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరమళ్ల కార్తీక్, వంశీ, దూసరి వెంకటేష్, ఉప్పల రవికుమార్, ప్రభాకర్, మల్లేష్, వెంకటేష్, రవికాంత్, సురేష్, భరత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టికొప్పల లింగయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామానికి చెందిన గట్టికొప్పుల లింగయ్య వర్ధంతిని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాణిక్యం, వెంకన్న, రాములు, వెంకన్న శ్రీను, సిద్దులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

బొమ్మలరామారం : ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మర్యాల గ్రామంలో గురువారం సీఐటీయూ జెండా విష్కరణ చేసి మాట్లాడారు. గత నాలుగు నెలలుగా కూలీ డబ్బులు అందక ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధు, మల్లేష్, బాలయ్య, యాదగిరి, దేవేందర్, వెంకటేష్, కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలోని కనుక దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, సర్పంచ్ పేలపూడి మధు , జెడ్పీటీసీ గొరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, కొనతం యాకూబ్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, లక్ష్మీనరసింహారెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.